

మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

శుక్రవారం, నవంబర్ 10, 2023 పేజీలు :

# యశస్విని రెడ్డి గెలుపు ఖాయం



-భారీ జనం తో యశస్విని రెడ్డి నామినేషన్

-రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తే నామినేషన్లు ఉపసంహరించుకుంటాం

-ఉచిత కరెంటు ఇవ్వకుంటే కేసీఆర్ ముక్కు నేలకు రాయాలి

-నమ్మకద్రోహి ఎర్రబెల్లి దయాకర్ రావు

-పాలకుర్తి బహిరంగ సభలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**పాలకుర్తి, నవంబర్ 9, మనం న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తే తాము ఎన్నికల్లో నామినేషన్లు ఉపసంహరించుకుంటామని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు గురువారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి నామినేషన్ వేశారు. అనంతరం జరిగిన విజయభేరి సభకు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణలో కుటుంబ పాలన, దొరల పాలన కొనసాగుతుందని సీఎం కేసీఆర్ అబద్దాలతో రాష్ట్రాన్ని ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన అన్నారు. రైతులకు 24 గంటలకు ఉచిత కరెంటు ఇవ్వకుంటే సీఎం కేసీఆర్ వరంగల్ లోని జయశంకర్ -మిగతా 8లో

## 6 గ్యారంటీ స్కీం లను
# తక్షణమే అమలు చేస్తాం

-ప్రత్యేక రాష్ట్ర కళను సాకారం చేసిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి గెలుపు ను కానుకగా ఇవ్వాలి

-హన్మకొండ ప్రజల ఆకాంక్షను కష్ట సుఖాలను విస్మరించిన వినయ్ భాస్కర్ అవసరమా ?

-నిరుపేద ప్రజలకు ఇంతవరకు ఒక్క డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేని ఎమ్మెల్యే అవసరమా ?

-ఎమ్మెల్యే గా గెలవగానే మొట్ట మొదటగా అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూమ్స్ ఇస్తాం : నామినేషన్ ర్యాలీలో నాయిని



**హనుమకొండ, నవంబర్ 9, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాయిని రాజేందర్ రెడ్డి గురువారం వేయి స్థంబాల గుడి నుండి భారి ర్యాలీ తో బయలుదేరి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను, విద్యార్థులను నిర్వీర్యం చేసింది, టిఎస్‌పిఎస్‌సి వైఫల్యం వల్ల, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో విద్యార్థి యువజన వర్గాలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తమ కళలు సాకారం -మిగతా 2లో

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది



-ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంది కాంగ్రెస్

-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర

**జఫర్‌గడ్, నవంబర్ 9, మనం న్యూస్ :** జఫర్‌గడ్ మండల పరిధిలోని దురగయ్య తండా లో రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గురువారం పాల్గొన్నారు. తండా వాసులు మాట్లాడుతూ ఎలక్షన్ అప్పుడు ఓటేసుకొని గెలిచిన -మిగతా 2లో

# మోసంల రెడ్డి రేవంత్ రెడ్డి

## -మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**పాలకుర్తి, నవంబర్ 9, మనం న్యూస్ :** పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్ని పార్టీలను మోసం చేసే మోసలా రెడ్డిని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు .గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీలను మోసం చేసి, మోసలా రెడ్డి రేవంత్ రెడ్డి నిఇప్పుడు కాంగ్రెస్ పార్టీనీ కూడా మోసం చేసేది రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు ఎమ్మెల్యే టిక్కెట్లు అమ్ముకున్నది నువ్వు మాది తాతల తండ్రుల నుంచి వేల ఎకరాలు ఉన్న కుటుంబం మాదని అన్నారు.ఓటమి ఎరుగని నాయకుడిని నేను.. సీఎం కేసిఆర్ తర్వాత వరుసగా గెల్చిన నాయకుడిని నేనేనని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్ చాలు అన్నావు.రేవంత్ రెడ్డి నీవు బ్రోకర్ మనిషివి.. బెదిరించి భూములు కాజేసిన వ్యక్తి వి నీవని అన్నారు.పాలకుర్తి ప్రజలు నన్ను వదిలి పెట్టరు.పాలకుర్తిలో లీడర్లను కొనే ప్రయత్నం చేస్తున్నారు.. నా వెంట ప్రజలు ఉన్నారు.ఎంతో మంది కరోనా రోగులను బతికించాననిమహిళల కోసం రూ. 10 కోట్లను ఖర్చు చేశాను.. 22 వేల మందికి డ్రైవింగ్ లైసెన్స్ లు ఇచ్చానని అన్నారు.నా జీవితాంతం ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు.మన ప్రజలను అవమానపరిచిన వాళ్లపై చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యలా తిరగబడాలని అన్నారు.ఎర్ర0రెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మొదటినుంచి నాకు పాలకుర్తి టికెట్ ఇస్తామని నమ్మించారని నన్ను కాదని ఝాన్సీ రెడ్డి కోడలు యశస్విని రెడ్డికి సీట్ కేటాయించారని పాలకుర్తిలో కాంగ్రెస్ ను చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎన్నికల ప్రచార యాత్రకు పెరుగుతోన్న మద్దతు

-బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన జనం కాంగ్రెస్ తో జత కడుతున్న తీరు
-కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తాం- పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం
-రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- బిఆర్ఎస్ అక్రమాలకు చెక్ పెడదాం
-ఎన్నికల ప్రచార యాత్రలో రేవూరి ప్రకాశ్ రెడ్డి
-ప్రచార యాత్రలో రేవూరితో పాటు పాల్గొన్న ఇనుగాల
-వెంకటరామిరెడ్డి, గన్నోజు శ్రీనివాస్



వరంగల్ (సంగెం), నవంబర్ 9, మనం న్యూస్ : కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎన్నికల ప్రచార యాత్ర జోరుగా కొనసాగుతోంది. యాత్రలో భాగంగా సంగెం మండలం కొత్తపల్లి, నల్లబెల్లి, తూర్పు తండా, జగ్గు నాయక్ తండాలో పర్యటించారు. బిఆర్ఎస్ అక్రమాలను ఎండగడుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేస్తూ కొనసాగారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, బిఆర్ఎస్ అక్రమాలకు తెరపడుతుందని అన్నారు. కాంగ్రెస్ రాజ్యంతోనే పేదల సంక్షేమం సాధ్యమవుతుందని చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తనను గెలిపిస్తే పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మాటిచ్చారు. మాయల మరాఠీ కెసిఆర్ పాలనతో ఒరిగిందేమీ లేదని బంగారు తెలంగాణలో బతుకులు ఆగమయ్యాయని అన్నారు. ఇకనైనా ప్రజలు కళ్ళు తెరిచి జరిగిన మోసాన్ని గ్రహించి కాంగ్రెస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించాలని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార యాత్రలో రేవూరితో పాటు పరకాల కాంగ్రెస్ ఇంచార్జ్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ నేత గన్నోజు శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి

-మిన్నంటిన జై కాంగ్రెస్, జయహో రేవూరి నినాదాలు



**పరకాల, నవంబర్ 9, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం నామినేషన్ వేశారు. రేవూరి నామినేషన్ పర్వానికి భారీగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చారు. రేవూరి వెంట ఇనుగాల వెంకటరామిరెడ్డి, దొమ్మాటి సాంబయ్య, శ్రవణ్, గన్నోజు శ్రీనివాస చారి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

### 6 గ్యారంటీ స్కీం లను

# తక్షణమే అమలు చేస్తాం





**మొదటి పేజీ తరువాయి.....** చేసుకుందామంటే నిరాశే మిగిలిందన్నారు. గత 15 సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వము నుండి ఎలాంటి నిధులు రావటం లేదు ఎంతో కొంత వచ్చిన కూడా అవి సొంత ప్రయోజనాల కోసం స్థానిక ఎమ్మెల్యే సమకూర్చుకున్నారు. విభజన చట్టంలో పొందుపరచిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందింది ఈ ప్రభుత్వాలు ప్రజలకు ప్రజలు ఎప్పుడూ నిర్బంధం భయభ్రాంతులతో బ్రతకవలసిన దుస్థితి. ఈ నియోజక వర్గం రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల కంటే ఎంతో వెనుకబడిపోయింది రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ స్థానంలో ఉండవలసిన హనుమకొండ వరంగల్ కాజీపేట్ సిటీ ఎంతో వెనుకబడిపోయింది. ప్రజలకు, ప్రజల ఆస్తులకు, ఇండ్ల స్థలాలకు రక్షణ లేకుండా పోయింది ఉమ్మడి రాష్ట్రంలో సాధించిన ప్రగతి స్వరాష్ట్రంలో ఆగిపోయింది. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలన అమలు చేస్తున్నది బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదు నిరుద్యోగ యువకులకు కార్పొరేషన్ రుణాలు బందు చేసిండ్రు హనుమకొండ నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి రాష్ట్రంలోనే 28 వ స్థానానికి నెట్టివేసినారు రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య వైద్య సంస్థలను నిర్లక్ష్యం చేసి ప్రజలకు అక్కరకు రాకుండా వాటి పట్ల విశ్వాసము లేకుండా చేసిండన్నారు. హనుమకొండ డ్రైనేజీ కాలువలు రోడ్లమీద పారుతున్నవి, కాకతీయ యూనివర్సిటీని భ్రష్టు పట్టించారు, నగరంలోని ముఖ్యమైన ప్రభుత్వ ఖాళీ స్థలాలను ఆక్రమించుకుంటున్నారు, హనుమకొండ సిటీని డల్లాస్ చేస్తానని ఖల్లాస్ చేసి పట్టణాన్ని సిరిసిల్ల, సిద్దిపేట కంటే వెనుకబడేసినారు రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ ట్రై సిటీని కక్షతో నిర్లక్ష్యం చేసినారు. కట్టించిన డబల్ బెడ్ రూమ్లు కూడా ఇవ్వడానికి ఇష్టపడటం లేదు, హనుమకొండ నిరుద్యోగులకు పట్టుమని పదిమందికి ఉద్యోగం కల్పించలేదు, ఏ ఒక్క విద్యాసంస్థను పునరుద్ధరించలేదు, ఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని, అధికారం కోసం వీరు ఎంతకైనా తెగిస్తారని, తొమ్మిది నర సంవత్సరాలల్లో చేయనిది ఎప్పుడు ఏం చేస్తారో ప్రజలు, విద్యావంతులు మేధావులు గమనించాలన్నారు. సీఎం కేసిఆర్, ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన కొనసాగించారు.వినయ్ భాస్కర్ నువ్వు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాజీపేటకు బస్టాండ్ జూనియర్ కాలేజి కావాలని కొట్లాడినవు కదా మరి ఇప్పుడు మీ ప్రభుత్వమే కదా అధికారంలో ఉంది మరి ఎందుకు నువ్వు తేలేక పోయావని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం రాగానే మాహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తాము, కాంగ్రెస్ పార్టీ ఏదయితే చెబుతుందో అది ఖచ్చితంగా చేస్తుంది ఇది వరకు చేసాము ఇప్పుడు చేస్తాం కాబట్టి ప్రజలందరు మోసపూరిత బిఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు.తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర కళను సాకారం చేసిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలి, వరంగల్ పశ్చిమ ప్రజలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, ఉద్యమకారులు, నిరుద్యోగులు, కవులు కళాకారులు నగర ప్రజలు నన్ను ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీఐ వరంగల్ పార్లమెంట్ ఇంఛార్జి రవీంద్ర ఉత్తమ రావు దల్వి, వరంగల్ వెస్ట్ ఏఐసిసి ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, ఏఐసీసీ సభ్యులు కొండపల్లి దయాసాగర్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ ఖుస్రు పాష, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభా రాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి రాజయ్య, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కొటిల్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు నసీం జాహన్, అబూబకర్, సుంచు అశోక్, ఏ నాగరాజు, బుద్ధా జగన్, గుంటి కుమార్, సీనియర్ నాయకులు పులి రాజు, ఎంవి రాజు, టిపిసిసి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రహీమున్నిసా బేగం, కర్రె బిక్షపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఎస్.సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, జిల్లా ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోమ్మతి విక్రమ్, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ తోట వెంకట రాజ్ కుమార్, జిల్లా ఏఐయుఈడబ్ల్యూసి జిల్లా చైర్మన్ గుంటి స్వప్న,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు అలువాల కార్తిక్, ఐఎన్టియుసి జిల్లా చైర్మన్ కూర వెంకట్. జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి, ఎం.వి. సమతా రాజు, నాగపురి లలిత, జంగా సులోచన, తాళ్ళపల్లి మేరీ, టి మానస మధు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అంబేద్కర్ రాజు, పల్లె రాహుల్ రెడ్డి, మహమ్మద్ ముస్తాక్ నేహాల్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

**మొదటి పేజీ తరువాయి...**నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని మాకు సరైన రోడ్డు సౌకర్యం లేదని ఇండ్లు కట్టీయలేదని, విద్యార్థులకు సరైన పాఠశాల కూడా లేదని ప్రభుత్వ దావఖాన కూడా తండాల్లో లేదని, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆనాడు కాంగ్రెస్ సమయంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్ల లోనే ఉన్నాము కేసీఆర్ ఒక్క ఇల్లు కూడా కట్టియలేదు అని తండా వాసులు తెలియజేశారు. అనంతరం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తప్పకుండా అమలు చేస్తామని, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించిందో బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి చెప్పాలన్నారు. ఒక ప్రభుత్వ పాఠశాలను కట్టించారా ? ప్రభుత్వ వైద్యశాలను కట్టించారా ? అంగన్వాడి సెంటర్లను మంజూరు చేశారా ? పశువైద్యశాలను మంజూరు చేశారా ? చదువుకునే విద్యార్థులకు గ్రంథాలయాలు ఏర్పాటు చేశారా ? కనీసం ఒక్క రేషన్ షాప్ నైనా కేటాయించారా ? ఇవేవీ ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకుండా కేవలం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి రాజకీయ లబ్ధి కోసమే ప్రకటించారని, రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.మండల అధ్యక్షుడు, మండల ముఖ్య నాయకులు, యువజన కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చల్లా దంపతులు



**వరంగల్, నవంబర్ 9, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేస్తున్న శుభ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబ సమేతంగా వరంగల్ లోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంట ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దేవరుప్పుల మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, నవంబర్ 9, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా దేవరుప్పులలోని కొత్తవాడ లో కలియ తిరుగుతూ అక్కడి ప్రజల కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి మరోసారి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని, తనను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

## ఘనంగా జాతీయ న్యాయ సేవల దినోత్సవం




**కాటారం, నవంబర్ 9, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల కేంద్రంలో గురువారం జాతీయ న్యాయ సేవల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నేషనల్ సర్వీస్ డే సందర్భంగా రైతులకు పార లీగల్ వాలంటీర్స్ (పిల్ విఎస్) లింగమల్ల రమాదేవి, పి అంజయ్య, పీక కిరణ్ మాట్లాడుతూ సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవ అందించడానికి చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కల్పించేందుకు, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ను నిర్వహించడానికి 11 అక్టోబర్ 1987 లో లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆక్టివ్ తీసుకురావడం జరిగిందన్నారు. ఇది 1995 నవంబర్ 9 వ తేదీన అమల్లోకి వచ్చింది అప్పటి నుంచి ఇదే రోజున ప్రతి ఏట జాతీయ న్యాయ సేవ దినోత్సవం జరుపుకుంటారు. దీనిని జాతీయస్థాయిలో ప్యాట్రన్ చీప్ గా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్రస్థాయిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యవహరిస్తారు. జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో లీగల్ సర్వీసెస్ అథారిటీలు పని చేస్తాయని ఈ చట్టం ఉచిత న్యాయ సహాయం, అవసరమైన వారికి సలహాలు మధ్యవర్తిత్వం, సామరస్యం ద్వారా కేసులను పరిష్కరించడం జరుగుతుందని రైతులకు తెలియజేసారు.

# హామీలు మరిచారు.. అప్పుల పాలు చేశారు



**నర్సంపేట, నవంబర్ 9, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నామినేషన్ వేశారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చెందుతారని సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రం ను ఏర్పాటు చేసిందన్నారు. 2500 వందల కోట్ల మిగులు బడ్జెట్ తోఇచ్చిన రాష్ట్రంను 6 లక్షల కోట్ల అప్పుచేసి ఉంచారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగం నియామకాలు చేయక, పరిశ్రమలు పెట్టక, ఉపాధి కల్పించక పోయిన తెలంగాణ రాష్ట్రంను అప్పుల పాలుచేశారన్నారు. సోనియమ్మ తెలంగాణలో జరుగుతున్న పరిపాలన చూసి ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంను అప్పులపాలు చేసి ప్రజల అభివృద్ధి జరగక ఉన్నారని ఇలానే ఉంటే రాష్ట్రము ఇబ్బందులకు గురి అవుతుందని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని 6 గ్యారంటీలతో ముందుకు వచ్చి ఎన్నికలకు సిద్ధం చేశారని అన్నారు .రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చెందాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అధిక సీట్లు గెలిచి కాంగ్రెస్ అధికారం లోకి రావాలని సూచించారు. నర్సంపేట నియోజవర్గ ప్రజలు చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు. ఈ సమావేశంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు కౌన్సిలర్ వేముల సాంబయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ తోపాటు పలువురు పాల్గొన్నారు.

### నాగరాజు సమక్షంలో

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**హసన్‌పర్తి, నవంబర్ 9, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులు, కార్యకర్తలు వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజ్ సమక్షంలో గురువారం 20 మంది సీనియర్ నాయకులు చేరారు. హసన్‌పర్తి మండలంలోని ఎర్రగట్టు గుట్ట, చింతగట్టు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి, శ్రీనివాస్, మోహన్ రెడ్డి, వెంకటేష్, రమేష్, చేరాలు, కిరణ్, తిరుపతి, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మనందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

### కాంగ్రెస్ గూటికి

## బిజెపి నేత జంబుల రవీందర్



**మొగుళ్లపల్లి, నవంబర్ 9, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు జంబుల రవీందర్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీకి చేరువయ్యారు. బుధవారం హైదరాబాదులోని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జంబుల రవీందర్ మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి తెలంగాణ సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అవినీతి, అసమర్ధ పాలనను అంతం చేసే దమ్ము కాంగ్రెస్ పార్టీకే ఉందని, తెలంగాణ రాష్ట్రాన్ని గడీలలో బంధించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను, టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని భావిస్తున్నందునే తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

# ఏటిఏ 12వ ఆవిర్భావ వేడుకలు



**వాజేడు, నవంబర్ 9, మనం న్యూస్ :** ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏటిఏ) 12 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వాజేడు మండల కేంద్రంలో కొమరం భీం విగ్రహం వద్ద గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటిఏ మండల అధ్యక్షులు ఇర్ప బాలాజీ మాట్లాడుతూ నేటి తెలంగాణ ప్రభుత్వం టీచర్ సమస్యలపై స్పందించ లేదని ముఖ్యంగా ఆదివాసి ఏజెన్సీ ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వాలు పెడచెవిన పెట్టడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వ ఉద్యోగులకు నెల మొదటి రోజు జీతాలు రాకపోవడం హాస్యాస్పదమన్నారు. జీఓ నెంబర్ 317 తో స్థానికత సమస్యలతో టీచర్స్ సతమతమవుతున్నారని తెలియపరిచారు. అదేవిధంగా ఏజెన్సీకి మైదాన ప్రాంతమునకు వ్యత్యాసం ఉండాలని ఏజెన్సీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు ఏజెన్సీలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులపై సీత కన్నుతో వ్యవహరించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కొండ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ జీవోలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి పీజీ హెచ్ఎం సిద్ధబోయిన జోగయ్య, పి బుచ్చిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొగా, ఏటీఏ సభ్యులు సిహెచ్ నాగేంద్రప్రసాద్, ఎన్ వెంకటేశ్వర్లు, ఎట్టి రాంభూపతి, జి అనిల్, పి రాజ్యలక్ష్మి, పిడి నాగేంద్ర, కే తిరుపతి, పిఈటి అనిల్, బి శ్రీనివాస్, మడే జనార్ధన్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు గండు రమేష్ గౌడ్

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి**



**మొగుళ్లపల్లి, నవంబర్ 9, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఆకినపల్లి గ్రామానికి చెందిన గండు రమేష్ గౌడ్ బిజెపిలో క్రియాశీలకంగా పనిచేసి గత కొంతకాలంగా స్తబ్దతగా ఉంటున్నారు. ప్రస్తుతం ఆయన గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు కలిగిన ఆయన బుధవారం హైదరాబాదులోని గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గండు రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆరూరి రమేష్



**పర్వతగిరి, నవంబర్ 9, మనం న్యూస్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేసిన శుభ సందర్భంగా అన్నారం షరీఫ్ యాకూబ్ షా వలి దర్గాలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం చేసిన ఉషా దయాకర్ రావు



**పాలకుర్తి, నవంబర్ 9, మనం న్యూస్ :** జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలలో నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకు ఓట్లు వేయాలని ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ఓటర్లను కోరారు.గురువారం మండలంలోని ముత్తారం, వల్మిడి గ్రామాల్లో దయాకర్ రావు విజయం కోరుతూ ఆ గ్రామాల బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటి, ఇంటికి, గడప, గడపకు కార్యక్రమం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు అశేష ప్రజా స్పందన లభించింది. ఉషమ్మ రాకను ఆహ్వానిస్తూ మహిళలు, ఓటర్లు తమ ఇళ్ల నుండి ఎదురేల్లి ఆహ్వానం పలికారు. దయన్న ఇన్నాళ్ళ పాలనలో మా కష్టాలలో ఆదుకున్నాదని, ఇక్కడ చాలా అభివృద్ధి, సంక్షేమం చేస్తున్నాడని దయన్న పాలనను ప్రశంశించారు. మా ఓట్లు దయన్నకు వేసి గెలిపించు కుంటామని ఆత్మీయతను చాటారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్ లు ఎంపిటీసి లు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, యువజన నాయకులు దయాన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కొండా సురేఖ

**- ప్రజా ఆశీర్వాదమే అంతిమ తీర్పుగా భావించి ముందుకు వెళ్తున్నాం కొండా సురేఖ-మురళీధర్ రావు**

**- కొండా సురేఖ గెలుపంటూ కార్యకర్తల నినాదాలు**



**వరంగల్, నవంబర్ 9, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓరుగల్లు ప్రజల ఆశాజ్యోతి మన అందరి అభిమాన నాయకురాలు కొండా సురేఖ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రిజ్వాన్ భాషా కి నామినేషన్ పత్రాలను అందజేసినారు. నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో కొండా మురళీధర్ రావు, కొండా సుష్మిత పటేల్ (చిట్టక్క) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ-మురళీధర్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అన్ని కులాల పేద ప్రజలకు ఎటువంటి లబ్ది జరగలేదని ముఖ్యంగా మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలని 10 లక్షల వరకు ఇస్తామని అని, ఏ ఒక్క మహిళా గ్రూపుకు కూడా వడ్డీ లేని రుణాలు ఇప్పించలేదని ఆవేదన వ్యక్తం చేసినారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ లోన్స్ లలో పది సంవత్సరముల నుండి పెద్ద ఎత్తున యువతకు అన్యాయం జరిగిందని ఇప్పటివరకు కూడా కార్పొరేషన్ లోన్స్ ఇవ్వలేదని, ఇది నాకు చాలా బాధాకరమని అన్నారు. ప్రతి కులంలో అనేకమంది అవస్థల పాలవుతూ అప్పులలో బతుకుతున్న వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యేగా నన్నపునేని నరేందర్ పట్టించుకోలేదని, ఇప్పటికైనా నరేందర్ ను ప్రజలు నమ్మడం లేదని అతను కారు టైర్లు ఇంజన్ పగిలిపోయిందని, ప్రజలు చెబుతున్నారని అన్నారు. వారికి అప్పన్న హస్తం లాగా కాంగ్రెస్ ఎప్పుడు తోడు ఉంటుందని లికొండా సురేఖలి తెలిపారు. రాబోయే ఎన్నికల్లో భూకబ్జాలు చేసే నన్నపునేని నరేందర్ ను వరంగల్ తూర్పు ప్రజానీకం ఓడగొడుతారని మా గెలుపుకు ప్రజలు స్వాగతం పలుకుతున్నారని తెలియజేసినారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలతో ప్రతి ఒక్కరికి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని కొండ సురేఖ చెప్పారు బిఆర్ఎస్ పార్టీ వాళ్లు చెప్పే మోసపూరితమైన హామీలకు ఉండకుండా కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తెలుగు మెజార్టీ తో కోరడం జరిగింది ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎలాంటి ఆపద సమయంలోనైనా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, కొండా అబిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు

**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**దేవరుప్పుల, నవంబర్ 9, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం, దేవరుప్పుల మండల కేంద్రంలో యువతతో రాష్ట్ర మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత ఏర్పాటు చేసిన కార్యకర్తల సమన్వయ సమావేశంలో, గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు రేవంత్ రెడ్డి ఓ లుచ్చా, లఫూట్, బ్లాక్ మెయిలర్,రేవంత్ రెడ్డి ని తన భార్య ముందే చాలాసార్లు తిట్టాను మోసాలు ఆపమని కోరాను కానీ మారలేదు మోసాలు చేయడం రేవంత్ రెడ్డి నైజం రేవంత్ రెడ్డి కి అవకాశం ఇస్తే తెలంగాణ నాశనం అయితది కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం రెచ్చగొడతారు కాంగ్రెస్ నేతల ప్రలోభాలకు గుర్రై బలి కాకండి. ఎన్నికల తర్వాత పాలకుర్తి లో ఇప్పుడు డ్రామాలు చేసే వాళ్ల అడ్రస్ కూడా దొరకదు మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకున్న నన్ను మరోసారి ఆశీర్వదించాలి గిరిజనులను పట్టించుకోని పాపాత్ములు కాంగ్రెస్ వాళు ృకేసిఆర్ పాలనలో తండాలు ఎలా అభివృద్ధి చెందాయో గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గిరిజనులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన ఆరూరి రమేష్



**వర్ధన్నపేట, నవంబర్ 9, మనం న్యూస్ :** వర్ధన్నపేట ప్రస్తుత ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు, రెడ్డిపాలెం చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేసి వర్ధన్నపేట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ సెగ్మెంట్ 107 (ఎస్సి) నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే కి సమర్పించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీ నిర్వహించిన మంత్రి దయాకర్ రావు



**పాలకుర్తి, నవంబర్ 9, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం, దేవరుప్పుల మండల కేంద్రంలో యువతతో రాష్ట్ర మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత ఏర్పాటు చేసిన కార్యకర్తల సమన్వయ సమావేశంలో, గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు రేవంత్ రెడ్డి ఓ లుచ్చా... లఫూట్.. బ్లాక్ మెయిలర్...రేవంత్ రెడ్డి ని తన భార్య ముందే చాలాసార్లు తిట్టాను.. మోసాలు ఆపమని కోరాను... కానీ మారలేదు.. మోసాలు చేయడం రేవంత్ రెడ్డి నైజం.. రేవంత్ రెడ్డి కి అవకాశం ఇస్తే తెలంగాణ నాశనం అయితది. కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం రెచ్చగొడతారు. కాంగ్రెస్ నేతల ప్రలోభాలకు గుర్రై బలి కాకండి. ఎన్నికల తర్వాత పాలకుర్తి లో ఇప్పుడు డ్రామాలు చేసే వాళ్ల అడ్రస్ కూడా దొరకదు. మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకున్న నన్ను మరోసారి ఆశీర్వదించాలి గిరిజనులను పట్టించుకోని పాపాత్ములు కాంగ్రెస్ వాళ్ళు కేసిఆర్ పాలనలో తండాలు ఎలా అభివృద్ధి చెందాయో గుర్తు పెట్టుకోవాలి.

# కడియం గెలుపును ఎవరు ఆపలేరు

**-పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు ప్రజలు**

**-భారీ ర్యాలీ నామినేషన్ తో మనోధైర్యాన్ని నింపిన స్టేషన్ ఘన్పూర్**

**-కార్యకర్తల అండ ప్రజల ధైర్యం కడియం కు ఎప్పుడు ఉంటుంది**

**-నిస్వార్థ ప్రజా సేవకుడు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**స్టేషన్ గన్పూర్, నవంబర్ 9, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సమితి శాసనసభ అభ్యర్థి కడియం శ్రీహరి నామినేషన్ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు ఆయనకు ఎప్పుడూ ప్రజల అండ ఉంటుంది కార్యకర్తల మనోధైర్యం ఉంటుంది ప్రజా సేవకుడు నిస్వార్థంగా పనిచేస్తాడు అని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. నామినేషన్ సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఎంపీడీవో కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా మరియు శివాజీ చౌక వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం సభలో దయాకర్ రావు మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ లో ఆయనను ఓడించడం ఎవరి తరం కాదని అందుకు నిదర్శనమే ఇక్కడికి ప్రజల మన్ననలు దీవెనలు అని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ తప్పకుండా భారీ మెజార్టీతో టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు కడియం శ్రీహరిని గెలిపించాలని ఆయన కోరారు నామినేషన్ సందర్భంగా ఇంత పెద్ద మొత్తంలో ప్రజలు ఇక్కడికి వచ్చినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను కలిసికట్టుగా కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. కడియం శ్రీహరి మాట్లాడు తూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి పాలకుర్తి కంటే ఎక్కువ అభివృద్ధి చేస్తాను ఇద్దరము పోటీ పడతాము నాయకత్వాన్ని బలపరచుదాము రాష్ట్రంలో భారతరాష్ట్ర సమితి ఒక ప్రణాళిక బద్ధంగా ఈ ఎన్నికలకు ముందుకు వస్తున్నదని రానున్న రోజులలో తప్పకుండా మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పరచుకొందామని వారన్నారు ఇప్పటికే స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాన్ని కొంత అభివృద్ధి చేశామని ఒక్కసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

# కుదువ పెట్టిన బంగారు ఆభరణాలు ఇవ్వని సీఈవో

**-గ్రామ పెద్దలను పోలీసులను ఆశ్రయించిన పట్టించుకోని వైనం**

**-న్యాయం చేయలంటున్న బాధితురాలు**



**రఘునాథపల్లి, నవంబర్ 9, మనం న్యూస్ :** బ్యాంకులో తీసుకున్న (లోన్) అప్పును అధికారులకు సకాలంలో చెల్లించిన కదువ పెట్టిన బంగారు అభరణాలు ఇవ్వని సీఈఓ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తనకు న్యా యం చేయాలని బాధితురాలు కోరుతుంది. వివరాల్లోకి వెలితే మండలంలోని కంచనపల్లి పీఏసీఎస్లో గ్రామానికి చెందిన ఇల్లందుల విజయమ్మ- బిక్షపతి దంపతులు ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు రు చదువుపెట్టి బ్యాంకులో తీసుకున్న అప్పుకు సంవత్సరానికి ఒక్కసారి మిత్తి చెల్లిస్తున్నారు. ఇదే క్రమంలో సొసైటీ బ్యాంకు సీఈఓగా విధులు నిర్వర్తిస్తున్న వంగ శ్రీనివాస్ బాధితురాలికి దగ్గరి బంధు కాగా బ్యాంకు అప్పును చెల్లిచేందుకు వెల్లారు. ఆదే అదనుగా భావించిన శ్రీనివాస్ బాధితుల వద్ద నుండి రూ. లక్ష నగదుగా తీసుకొని బ్యాంకు అప్పును తీర్చిన్నట్లు రికార్డులో పేరును నమోదు చేసుకున్నాడు. కుదువపెట్టిన బంగారు భరాణాలు ఇవ్వమిన సీఈఓను అడుగగా బ్యాంకు టైం ఐపోయింది. ఉదయం రండి ఇస్తానని నమ్మబలికాడు. దీంతో బాధితులు మరునాడు బ్యాంకు వెల్లి బంగారం ఇవ్వమని కోరగా ఇవ్వకుండ ఇబ్బందులకు గురిచేశాడు. ఇదే విషయాన్ని గ్రామంలోని పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టగా బాధితులు బ్యాంకు అప్పు క్లియర్ చేసినప్పటకి బంగారం ఇవ్వలేదని సాక్షులు తెలిపారు. ఏండ్లు కడిచిన బంగారం ఇవ్వకపోవ డంతో పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పదించి తమకు న్యాయం చేసి అభరణాలు ఇప్పించి సీకుఓ. పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విలేకర్ల సమా దేశంలో బోరున విలపిస్తు చెప్పింది.

# స్టేషన్ఘన్పూర్‌లో గాదే వర్ష నామినేషన్

**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 9, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలోని ఆర్డీవో ఆర్డీవో కార్యాలయంలో గాదే వర్ష ఎన్నికల అధికారి రామ్మూర్తికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గాదె పృథ్వి వర్షా మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అందుకోసమే ఈ నియోజకవర్గంలోని ఒక మహిళగా నామినేషన్ వేసి వారి సమస్యల పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు ఈ రాష్ట్ర ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని నిత్యవసర వస్తువులు ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని వారు




తీవ్రంగా విమర్శించారు గ్రామ గ్రామాన సమస్యలపై పోరాటాలు చేస్తామని ఓట్లు అడుగుతామని వారు తెలిపారు

## మరో సెట్ నామినేషన్ వేసిన రాజనాల శ్రీహరి



**వరంగల్ టౌన్, నవంబర్ 9, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ రెబల్ అభ్యర్థి రాజనాల శ్రీహరి గురువారం మరో సెట్ నామినేషన్ దృవపత్రాలు సమర్పించారు.

## అడుగడుగునా విజయారెడ్డికి నీరాజనాలు పలుకుతున్న ప్రజలు



**శ్రీనగర్ కాలనీ, నవంబర్ 9, మనం న్యూస్ :** ఖైరతాబాద్ నియోజకవర్గ అభ్యర్థి విజయ రెడ్డి కి ఖైరతాబాద్ లో విజయ రెడ్డి కి అడుగడుగునా ప్రజలు స్వాగతం పలికారు.

## మైనంపల్లి రోహిత్ క్యాంపేయిన్ లో పాల్గొన్న మారికంటి భవానీ రెడ్డి



**ఎన్జీఓస్ కాలనీ, నవంబర్ 9, మనం న్యూస్ :** మైనంపల్లి రోహిత్ క్యాంపేయిన్ మెదక్ లో టిపిసిసి ప్రచార కమిటి జాయింట్ కన్వీనర్ మారికంటి భవానీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలి వీస్తుందని డిసెంబర్ లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్నదని అన్నారు.

## దుబ్బాక నియోజకవర్గం ప్రచారంలో పాల్గొన్న మారికంటి భవానీ రెడ్డి



**శ్రీనగర్ కాలనీ, నవంబర్ 9, మనం న్యూస్ :** చెరుకు శ్రీనివాస్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం లో టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మారికంటి భవానీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, రాష్ట్రమంతటా ప్రజలు బిఆర్ఎస్ ను చీదరించుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిన తరువాత అవినీతి అక్రమార్కుల భరతం పడుతామని అన్నారు.

## అపోజిషన్ వాళ్ళు చేసే ఎమోషనల్

# పోలరైజేశన్‌ను బద్దలు కొడుతున్న తూర్పు మైనారిటీలు

**- ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా భారీగా తరలిన మైనారిటీ మహిళలు భారీ ర్యాలీ**

**- నరేందర్ కారు గుర్తుకే ఓటు అంటూ నినాదాలు**

**మీ ఇంటి బిడ్డను...ఆపదంటే అండర్ బ్రిడ్జి వద్దకు రండి...**

**- చింతల్ ప్రజలు సుబేదారి కలెక్టర్ ఆఫీస్ పోవాల్సిన అవసరం లేదు...కలెక్టర్ ఆఫీసు చింతల్ ప్రజల వద్దకు తీసుకొచ్చా...**

**- చింతల్ గొప్పగా అభివృద్ధి చేసాము**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్, నవంబర్ 9, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని చింతల్ ప్రాంతంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ చేరికల కార్యక్రమానికి మహిళలు చింతల్ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున హాజరై చింతల్ ఫ్లైఓవర్ వద్ద ఘన స్వాగతం పలికి డీజే మోతలు, డప్పు చప్పులతో టపాసుల శబ్దాలతో చింతల్ ప్రాంతమంతా దద్దరిల్లింది. జయహో నరేందర్ కారు గుర్తుకే మన ఓటు అంటూ మైనారిటీ మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు ఘన



స్వాగతం పలికారు. చింతల్ ప్రజలు హారతిచ్చి, బొట్టుపెట్టి కారు గుర్తుకే ఓటేస్తామంటూ నినదించారు, సుమరు రెండు వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తరువాత మన వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎలా ఉంది అనేది మీరే బేరీజు వేసుకోండి, 2014 కు ముందు చింతల్ ఎట్లా ఉండేది ఇప్పుడు ఎంత గొప్పగా మారింది అనేది మీ కళ్ళముందు ఉంది, కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అవకాశం ఇస్తే చింతల్ ఏం బాగుపడింది, యువత, మన మహిళలు ఎం బాగుపడ్డారు ఒక్కరికి ఉపాది దొరకలేదు, కాంగ్రెస్ పాలకులు అజంజాహి మిల్స్ అమ్ముకుని మనకు ఉపాది లేకుండా రోడ్డున పడేస్తే మన బిడ్డలు మోటర్ ఫీల్డ్,హోటల్స్,దుబాయ్ ఇతర దేశాలకు వెళ్ళి పని చేసుకుంటున్నారు ఆనాడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసి ఉపాది కల్పన చేస్తే ఇప్పుడు ఈ గోస ఉండేది కాదు గతంలో కాంగ్రెస్ వాళ్లు ఒక్క చిన్న రోడ్డు పోస్తే మహా గొప్ప కానీ నేడు తెలంగాణ వచ్చాక నేను ఎమ్మెల్యే అయ్యాక డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ గారికి పూర్తి సహకారం అందించి ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడ్డాము చింతల్ లోని అన్ని కాలనిలలో అభివృద్ధి చేసాము కొంత మేర ఆగితే త్వరలో పూర్తి చేస్తాం, ఇంనేడ్లు జరగని అభివృద్ధి తెలంగాణ వచ్చిన ఈ పది సంవత్సరాలలో గొప్పగా అభివృద్ధి జరిగింది. ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పరకాల పోయి పరకాల అవ్వగారిల్లు,వరంగల్ అత్తగారిల్లు అని చెప్తున్నారు వరంగల్ తూర్పులో పోటీ చేసి తప్పు చేసాము అని మాట్లాడుతున్నారు. మరి మన ప్రాంతం అంటే మన ప్రజలు అంటే అంత చులకన వాళ్లకు అలాంటి వాళ్ళను తరిమికొట్టండి చింతల్ ను గొప్పగా అభివృద్ధి చేసాము చింతల్ రోడ్డు సీదా మెగా టెక్స్టైల్ పార్క్ కు వరకు గొప్పగా ఏర్పాటు చేసాము మెగా టెక్స్‌టైల్ పార్క్ లో మూడు కంపెనీలు ఏర్పాటు జరిగింది మనకు పది వేల ఉద్యోగాలు వస్తాయి. కేసీఆర్ మ్యానిఫెస్టో లో మహిళలలకు శుభవార్త చెప్పారు 18సంవత్సరాలు నుండి 57 సంవత్సరాలు ఉన్న మహిళలకు సౌభాగ్యాలక్ష్మీ ద్వారా 3 వేలు భృతి అందిస్తాం. పెన్షన్ 2 వేలు నుండి 5 వేలకు వికలాంగులకు 4వేల నుండి 6వేలకు పెంచుతున్నాం, కేసీఆర్ మాటంటే మాటే ఇప్పటికే వరకు అన్ని నెరవేర్చారు, ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ సర్కారు గ్యాస్ సిలిండర్ 400 వందలకు అందిస్తారు, సహజ మరణం చెందిన కేసీఆర్ బీమా ద్వారా 5లక్షల రూపాయలు అందిస్తాం, కేసీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా 15 లక్షల వరకు వైద్యం చేసుకొనే వేసులుబాటు ఉంది, పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్, 3 వేల గృహాలక్ష్మి ఎన్నికల అనంతరం అందిస్తాం, ప్రభుత్వ భూమి ఉన్న చోట నిరుపేదలైన వారికి స్థలం అందించి గృహాలక్ష్మి కేటాయిస్తాం. మసీదును,మదర్శలా షాదీఖాన 10 కోట్లతో గొప్పగా నిర్మించుకుందాం. 100ఏండ్ల వరకు ఎమ్మెల్యేగా గుర్తిండి పోయే విధంగా ఎల్బీనగర్ షాదీఖాన నిర్మాణం చేస్తున్నాం. ఇద్దరు మైనారిటీలకు 2కార్పొరేటర్, ఒక కో అప్షన్ ఇచ్చాము రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో 4 కార్పొరేటర్ ఒకటి కో అప్షన్ కేటాయిస్తాం విద్యలో బాగంగా నియోజకవర్గంలో 7గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసాము దేశాయిపేటలో మైనార్టీ బాలికల గురుకుల పాటశాల కోసం పక్కా భవనాలు నిర్మిస్తున్నాము, వైద్యంలో 24 అంతస్థుల హాస్పిటల్ నిర్మాణం జరుగుతుంది. ఆ హాస్పిటల్ లో 25వందల ఉద్యోగాలు వస్తాయి మంచి వైద్యం అందుతుంది, చింతల్ పక్కనే కలెక్టరేట్ ఏర్పాటు చింతల్ ప్రజలు



సుబేదారి కలెక్టర్ ఆఫీస్ పోలె...కలెక్టర్ ఆఫీసు చింతల్ ప్రజల వద్దకు తెచ్చిన ఘనత నాది, ఇక్కడ ప్రజల ఆస్తి విలువ గొప్పగా పెంచాము గ్రీన్ జోన్ కింద ఈ ప్రాంతం ఉందన్నారు ఆ గ్రీన్ జోన్ నుండి తొలగించే జిమ్మేదారి నాది చింతల్ సమీపంలో అండర్ పాస్ నిర్మిస్తాం, 55 ఏండ్లు కాంగ్రెస్ ఎం ఘనకార్యం చేసింది అనేది మీకు బాగా తెలుసు బిఆర్ఎస్ సర్కారును ఆదరించండి. చింతల్ ప్రాంతంలో ఒక బస్తి దవాఖాన ఏర్పాటు చేస్తాం కరోనా కష్టకాలంలో ఇప్పుడు కనిపించే నాయకులు ఒక్కరు రాలే ఒకరు పొల్టి లో ఉంటే మరొకరు ఫామ్ హౌస్ లో ఉన్నారు. కానీ నేను మాస్కులు పెట్టుకొని హాస్పిటల్ చుట్టూ తిరిగి బెడ్స్ ఇంజెక్షన్స్ ఇప్పించాం, 25 వేల మందికి నిత్యవసర సరుకులు అందించాం, ఇక్కడ పుట్టి ఇక్కడే పెరిగిన నాకు ఇక్కడి పరిస్థితి తెలుసు కాబట్టి మన బతుకులు మార్చడానికి నేను అహర్నిశలు శ్రమిస్తున్నా, ఎక్కడి నుండో వచ్చిన వాళ్ళను నమ్మితే గోస పడతాం ఏమైనా పని పడితే ఒకరు వంచనగిరి ఒకరు వర్ధన్నపేట మీరు ఎం పని పడ్డా అక్కడికి పోవాలి కానీ నేను పక్కా లోకల్ అండర్ బ్రిడ్జి దగ్గరే ఉంటా ఆపద అని వస్తే నా ఇంటి గేట్లు ఎప్పుడు తెరిచే ఉంటాయి కాబట్టి మీ ఇంటి బిడ్డనైనా నన్ను ఎన్నుకోండి. ఇంత గొప్పగా అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీని ఆదరించండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి. ఈ సందర్భంగా వరంగల్ లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఫిరోజ్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమం లో సుమారు 100 కుటుంబాలు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్ ఖాదీ బోర్డు చైర్మన్ మౌలానా యూట్యూబ్ జావిద్ డివిజన్ అధ్యక్షుడు యాకయ్య,బిఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీను, షర్ఫోద్దిన్, ఫెరోజ్,ఫసియోద్దిన్,సుల్తాన్,సమీనా షబ్బీర్ జాకా హమ్మద్ అక్రమ్ యాకోబ్ భాయి షుకుర్ బేగ్, క్రాంతి లావణ్య మధు అనిల్ రమేష్ రవి ఎల్లయ్య మురళి కిట్టు రాజకుమార్ జంపయ్య బిక్షపతి కాజా తదితరులు పాల్గొన్నారు

# ఓటు వేయకపోతే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు హరించుకుపోతాయి

## జిల్లా కలెక్టర్ శశాంక

**విద్యానగర్, నవంబర్ 9 మనం న్యూస్:** గురువారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కేసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించి పోలింగ్ కేంద్రాల వసతుల కల్పన పర్యవేక్షణతో పాటుగా భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఓటరు చైతన్యం అవగాహన కార్యక్రమంలో భాగంగా స్వీప్ ప్రచార కార్యక్రమంలో పాల్గొని యువతను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం అనేది జన్మ హక్కుల భావించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోకపోతే వ్యక్తిగత భావ స్వేచ్ఛను విడనాడినట్లేనని ప్రజాస్వామ్యంలో విలువ కోల్పోతామన్నారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమని అంది వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మార్పు అనేది యువతనుండే మొదలవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మతాలు కులాలు వర్గాలు భాషలు ఎన్నైనా భావం ఒకటేనని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు మనదేశంలో 141 కోట్ల జనాభా ఉందన్నారు అందులో కేవలం 60 శాతం మాత్రమే ఓటు నమోదు అయితున్నదని ఇది యువత ఆలోచించవలసిన విషయం అన్నారు. ఎన్నికలలో సరైన నాయకుడు ని ఎన్నుకునే హక్కు యువతకే ఉందని ఆ




రీతిలో విశ్లేషణ చేయాలన్నారు. బావి భారత పౌరులని అమూల్యమైన ఉజ్వల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తాత్కాలిక తాయిలాలకు అత్యంత విలువైన ఓటు హక్కును విక్రయించుకోరాదని ప్రలోభాలకు లొంగిపోరాదని ఒత్తిడికి గురికారాదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 80 సంవత్సరములు దాటిన వయవృద్ధులు దివ్యంగులు తో మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై తక్షణం స్పందిస్తామని సమస్యలు ఉంటే తెలపాలని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధులు ఓటు హక్కు పొందటం వినియోగించుకోవడం వంటి పలు అంశాలపై పాటలు పాడి యి ́ ం ం వ త ́ న ం ఆలోచింపజేశారు. అంతకుముందు మండలంలోని బేరువాడ , కాట్రపల్లి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ స్వయంగా పరిశీలించారు ర్యాంపు నిర్మాణాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వీల్ చైర్ వచ్చి వెళ్లేలా ర్యాంపులు ఉండాలని తెలియజేశారు పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్న లైటింగ్ సౌకర్యాలను పరిశీలిస్తూ త్రీ పిన్స్ సౌకర్యం కల్పించాలన్నారు వెబ్ కాస్టింగ్ నిర్వహణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి కేసముద్రం తాసిల్దార్ దామోదర్ ఎంపీడీవో రవీందర్ సిడిపిఓ డెబోరా అంగన్వాడి సిబ్బంది కేసముద్రం కలవల గ్రామాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు దివ్యాంగులు వయవృద్ధులు తదితరులు పాల్గొన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి కార్యాలయం మహబూబాబాద్ వారిచే జారీ చేయనైనది

## దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలవాలని గ్రామ దేవతకు కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు..



చెన్నారావుపేట, నవంబర్ 9, మనం న్యూస్ : మండలంలో పాత ముగ్ధంపురం గ్రామంలో గురువారం నర్సంపేట ఎమ్మెల్యే గా దొంతి మాధవరెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలను గడప గడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి రాష్ట్రంలోని పేద ప్రజలకు, నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నను మాస వీరస్వామి, ఉప సర్పంచ్ కర్ణాకర్, క్లస్టర్ ఇంచార్జిలు నన్నెబోయిన రమేష్, బొంత శ్రీనివాస్, కుండే కుమార స్వామి, సీనియర్ నాయకులు పోలేపల్లి బిక్షపతి, వేములపల్లి కుమారస్వామి, మేకల చిన్నస్వామి, కట్టూరి లక్ష్మణాచారి, మంచిగా స్వామి, వల్ల ఉప్పలయ్య, గుర్రం బిక్షపతి, ఎస్ కే పాషా, ఎస్.కె బొత్త, సంపత్ , భార్గవ్, కొండపర్తి గంగయ్య యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యం



మొగుళ్ళపల్లి, నవంబర్ 9, మనం న్యూస్ : దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని యువనేత ఎరబాటి మాతాజీ అన్నారు. గురువారం ఆయన నేతృత్వంలో గణేష్ పల్లి గ్రామానికి చెందిన యువకులు భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎరబాటి మాతాజీ మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులకు, యువతకు తీరని అన్యాయం జరిగిందన్నారు. విద్యను ప్రైవేటీకరణ చేసి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయక నిరుపేద విద్యార్థులకు విద్యను దూరం చేశారని, నిరుద్యోగ యువతకు దక్కాల్సినవ ఉద్యోగాలను నోటిఫికేషన్ ఇవ్వకుండా విద్యార్థి, యువకులను నిస్సహాయకులను చేసే..మందుకు బానిసలను చేసిన ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సాంబయ్య, ఎ విజేందర్, ఎం రవి, ఆర్ శివ, ఎస్ కుమారస్వామి, ఎన్ రవి, ఏ చిరంజీవి, ఎన్ వీరేశం తదితరులున్నారు.

# గన్‌పూర్‌లో బిజెపి అభ్యర్థి గుండె విజయరామారావు నామినేషన్

**స్టేషన్గన్పూర్, నవంబర్ 9, మనం న్యూస్ :** స్టేషన్గన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయంలో బిజెపి శాసనసభ అభ్యర్థి ఉండే విజయరామారావు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం భారీ ర్యాలీగా చత్రపతి చౌకు వద్దకు వెళ్లారు ఈ సందర్భంగా జరిగిన సభలో బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్ మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడని ఆ ప్రవేశపెట్టిన పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అనుభవిస్తున్నారని కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం మేమే చేసాం అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఇది సరి అయింది కాదని కేంద్రం నుండి వచ్చే నిధులను కూడా తెలంగాణలో అమలవుతున్నాయని ఇది ప్రచారం చేయాలని కార్యకర్తలు అందుకు సంసిద్ధంగా ఉండాలని రానున్న ఎన్నికలలో గుండె విజయ రామారావును అత్యధిక మెజార్టీతో




గెలిపించాలని ఆయన కోరారు బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, హనుమకొండ జిల్లా ఇంచార్జ్ మురళీధర్ గౌడ్, చిలక విజయరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా కాషాయం జెండా ఎగురుతుందని స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో కూడా బిజెపి పక్షాన ప్రజలు ఉన్నారని గ్రామ గ్రామాన అత్యధికంగా ప్రచారం చేస్తున్నామని అందుకు ప్రజలు సహకరించాలని వారు కోరారు మాజీ మంత్రి స్టేషన్గన్పూర్ బిజెపి అభ్యర్థిడా గుండె విజయరామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి ద్రోహి ఎవరు అంటే కెసిఆర్ అని చెప్పద తప్పదని వారన్నారు 1200 మంది యువకిశోరాలను బలిదానం చేసుకుని తెలంగాణను తెస్తే కుటుంబ పాలన అయిందని ఎవరికి ఉద్యోగాలు రాలేదని దళితులకు మూడే ఎకరాలు దళిత ముఖ్యమంత్రి ఇంటింటికి ఉద్యోగం ఇలా చెప్పుకుంటూ పోతే ద్రోహం చేసిన వ్యక్తి కెసిఆర్ అని ఆయనకు ఈ రాజకీయంలో పరిపాలించే అర్హత లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు రానున్న ఎన్నికలలో తప్పకుండా రాష్ట్రములో బీజేపీ ప్రభుత్వం వస్తుందని మెజార్టీ ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారని ఘనపూర్ లో కూడా నేను ఎంతో అభివృద్ధి చేశానని ఈ నియోజకవర్గ ప్రజలకు తెలిసిన అని అవినీతిపరుడను కానని అభివృద్ధి చేశానని మరొక్కసారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. స్టేషన్ ఘణపూర్ డా గుండె విజయరామారావు తన ప్రచార వాహనం లో తిరుగుతూ బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు అభివాదం చేశారు. నామినేషన్ దాఖలు కంటే ముందు తిరుమలనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్టేషన్ ఘణపూర్ నియోజక వర్గంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఒకే గ్రామానికి 20 కోట్ల రూపాయల నిధులు ఇచ్చిన మొనగాన్ని-నన్ను ఆశీర్వదించండి





**నాతో మీకు అభివృద్ధి జరిగిందంటే చర్చ చేసి మరి ఓటెయ్యండి లేదంటే తిరస్కరించండి**

**-కరోనా వస్తే సొంత గ్రామ ప్రజలని పట్టించుకోని దొంతికి ఓటు అడిగే నైతిక హక్కు లేదు...**

**-నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి**

**చెన్నారావుపేట, నవంబర్ 9, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని అమీనాబాద్ గ్రామం తో పాటు మరికొన్ని గ్రామాల్లో ప్రచారం మొదలుపెట్టిన పెద్ది.నన్ను ఆశీర్వదించండి హక్కున చేర్చుకోండి మళ్లీ నర్సంపేట నియోజకవర్గం నుండి గెలిపించినట్టయితే మీ రుణం తీర్చుకుంటా.అంటూ చెన్నారావుపేట మండల కేంద్రంలోని అమీనాబాద్ గ్రామంలో ప్రచారంలో మొదలుపెట్టి న ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డికి బతుకమ్మలు, టపాసులు డప్పు చెప్పులు డీజే పాటలతో జన నీరాజనం పలికారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ అమీనాబాద్ కు తను చేసిన అభివృద్ధి గురించి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వాడకు కోటి రూపాయలతో సిసి రోడ్లు, 20 లక్షలు తో పల్లె దావకాన, కోటి రూపాయలతో సహకార సంఘాన్ని నిర్మించామని అమీనాబాద్ ఒక్క గ్రామానికి 20 కోట్ల నిధులు ఇచ్చిన మొనగాన్నినేనే అన్నారు. అపోజిషన్ పార్టీకి చెందిన అభ్యర్థి సొంత గ్రామమైనప్పటికీ ఎలాంటి అభివృద్ధి చేసిన పాపాన పోలేదని కరోనా వస్తే సొంత ఖర్చులతో నర్సంపేటలో ఐసోలేషన్ ఏర్పాటు చేసి ఎంతగానో సేవ చేసామని కరోనా వచ్చినప్పుడు సొంత గ్రామంలో ఉన్న ప్రజలను కూడా కన్నెత్తి చూడని నాయకున్నా మీరు నమ్మేది అని ఈసారి ఆశీర్వదించి నన్ను అసెంబ్లీకి పంపిస్తే. మళ్లీ వచ్చి పల్లెల్లో మీ రుణాన్ని తీర్చుకుంటానని చేసింది కొంతే చేయాల్సింది ఇంకా మిగిలిందని అది నా వల్లే సాధ్యమైతుందని ప్రజలకు వివరించే ప్రయత్నం చేశాడు. గ్రామ గ్రామాన కాలినడకన తిరుగుతూ ఓటర్లను ఓటడిగే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, ఎన్నికల ఇంచార్జ్ రాయిడి రవీందర్ రెడ్డి,అమినాబాద్ క్లస్టర్ వీరారెడ్డి ,బాల్న వెంకన్న, కంది కృష్ణారెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షుడు కుండే మల్లయ్య,రైతు కన్వీనర్ బుర్రి తిరుపతి, జెడ్పి కోఆప్షన్ ఎండి రఫీ, నరేందర్, తూటి శీను, కంది కృష్ణ చైతన్య, కొండవీటి పావని ప్రదీప్, మాజీ జెడ్పిటిసి రామిరెడ్డి, రాస మల్ల సతీష్, మార్కెట్ డైరెక్టర్ మాధాసి కుమారస్వామి సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నాయకులను ఉతికి ఆరేసిన మారికంటి భవానీ రెడ్డి

**శ్రీనగర్ కాలనీ, నవంబర్ 9, మనం న్యూస్ :** సిద్ధిపేట, దుబ్బాక, మెదక్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మైనంపల్లి రోహిత్ లతో కలిసి టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మారికంటి భవానీ రెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మధ్య పడ్డ వర్షాల కారణంగా



నియోజకవర్గంలో మీ ఏరియాలో మోకాళ్ళ లోతు నీళు ్ళ వచ్చి ప్రజలు నానా ఇబ్బంది పడుతుంటే ఇక్కడి ఎమ్మెల్యే వచ్చి బతుకమ్మ ను ఆడి వెళ్ళిందని ప్రజలు పడుతున్న బాధలు ఇక్కడి ఎమ్మెల్యే కు అవసరం లేదని అన్నారు. ఇప్పుడు జరుగబోయే సాధారణ ఎన్నికలలో మీ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. మెదక్ లో డబల్ బెడ్ రూమ్ లు ఐదు వేల ఆరు వందల మందికి పైగా రావలసి ఉండగా సగం మందికి కూడా రాలేదని ఆరోపించారు.

# యశస్విని రెడ్డి గెలుపు ఖాయం





**మొదటి పేజీ తరువాయి...**
విగ్రహం వద్ద ముక్కు నేలకు రాయాలని అన్నారు. పీడిత తాడిత దొరల అరాచకాలపై పోరాటం చేసిన పాలకుర్తి పౌరుషం వచ్చే ఎన్నికల్లో దయాకర్ రావు ఓడించేందుకు చూపించాలని చాకలి ఐలమ్మ స్ఫూర్తితో దొరల గడీలను బద్దలు కొట్టేందుకు సిద్ధం కావాలని అన్నారు.

**ఈసారి ఎన్నికల్లో దొరల గడీలను పూడ్చివేద్దాం ...**

అమెరికాలో రక్తాన్ని చెమటగా మార్చి పైసా పైసా పోగుచేసి పాలకుర్తి ప్రజల అభ్యున్నతి కోసం ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డి కృషి చేస్తుంటే, ఇక్కడ సంపాదించిన వేల కోట్ల అక్రమ సంపాదనను మంత్రి దయాకర్ రావు అమెరికాలో దాచిపెడుతున్నారని ఆరోపించారు. 40 ఏళ్ల దయాకర్ రావు రాజకీయంలో అక్రమ సంపాదనలే తప్ప ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదు కల్వకుంట్ల కేసిఆర్, దయాకర్ రావు దొరల పానాలలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి. వచ్చిందని అన్నారు. చెన్నూరు రిజర్వాయర్ కోసం రూ 360 కోట్ల బడ్జెట్ కేటాయిస్తే, దయా కర్ రావు రూ 7 వందల కోట్లకు పెంచి, రూ 200 కోట్లు దోచుకున్నాడని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఓటు ద్వారా నిరూపించుకోవాలి. దయాకర్ రావుకు 150 ఎకరాలు ఎక్కడినుంచి వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు ఉచిత కరెంటు రుణమాఫీ 1200 కోట్ల బకాయిలను చెల్లించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన స్పష్టం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని ఆరోగ్యారంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు ఎర్రబెల్లి దయాకర్ రావు నమ్మకద్రోహి అని తనను జైలుకు పంపించాడని ఆయన అన్నారు. తెలంగాణలో టిడిపిని దెబ్బతీసే కుట్ర చేశాడని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా మీ కోసం అండగా నేనుంటానని ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని ఆయన స్పష్టం చేశారు. డిసెంబర్ 9 న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేసులను ఎత్తివేస్తామని ఆయన చెప్పారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి మాట్లాడుతూ తాము మా అత్త గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు ఆమె చెప్పారు. తాను రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేద్దామనుకుంటే కొంతమంది కుట్ర చేసి ఆమెకు పౌరసత్వం రాకుండా చూశారని అన్నారు. ప్రాంత ప్రజల కోసం కార్యకర్తల కోసం తనను ఎమ్మెల్యేగా నిలబెట్టారని ఆమె చెప్పారు. తనుగా ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా ఉంటూ సేవ చేస్తానని ఆమె అన్నారు తనకు ఎమ్మెల్యేగా వచ్చే జీతం ప్రజల కోసమే ఖర్చు పెడతానని ఆమె చెప్పారు. అనంతరం రేవంత్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ బిజెపి పార్టీ నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల, రాజయ్య, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ, బండ్రు శోభారాణి, ఎన్నికల పరిశీలకుడు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, సిపిఐ నాయకులు విశ్వేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కృష్ణమూర్తి, సురేష్ పాల్గొన్నారు.





# కేఆర్ నాగరాజు కు బ్రహ్మరథం పట్టిన రెడ్డిపాలెం గ్రామ ప్రజలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 09 మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు మండలం రెడ్డిపలెం గ్రామం లో గురువారం రోడ్ షోలో భాగంగా రెడ్డి పాలెం గ్రామ మహిళలు అందరూ వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు కు సీనియర్ నాయకులు, ఏకలవ్య చైర్మన్ సాంబయ్య బ్రహ్మరథం పట్టారు. ఆనంతరం వారితో పాదయాత్రలో పాల్గొని గ్రామంలోని గడప గడప తిరుగుతూ ప్రజలతో మమేకమై ఇటీవలే సోనియమ్మ ప్రకటిం చిన 6 గ్యారెంటీ పతకాలను వివరిం చారు. తధానంతరం చర్చిలో దర్శించుకొని, చర్చి పాస్టర్ తో దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



అని ధీమా వ్యక్తం చేశారు.రెడ్డి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ అధికార పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు.

**పార్టీలో చేరిన వారు:** మాల మహా నాడు అధ్యక్షులు మన్నె బాబురావు, మండల అధ్యక్షులు మహేష్, ఐనవోలు మండల కంటెస్టెడ్ జెడ్పిటిసి బుచ్చి రెడ్డి, సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి,చందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, రాజి రెడ్డి,అనిల్ రెడ్డి, సమ్మయ్య,సుమంత్ రెడ్డి,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, నాయకులు, బూత్ కన్వీనర్లు.కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.